


నాకు ఆటలంటే ఎంతో యిష్టం ఆటలాడితె చెడిపోతారని మా మామ్మగారనేవారు ఆటలు కూడూ గుడ్డా పెట్టవని మా తాతగారనేవారు అందువల్ల ఏ ఆటలజోలికీ పోకుండా కష్టపడి చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించుకుని ఇప్పుడు సుఖంగా జీవిస్తున్నాను నాతోపాటు చదువుకున్న వాళ్ళలో ఆటలపేరు చెప్పి చదువులను అశ్రద్ధ చేసినవారంతా ఇప్పుడు జీవితంలో కష్టాలుపడుతూ పశ్చాత్తాపం కూడా పడుతున్నారు

నాకు మాత్రం ఆటలంటే మోజులేదు. పేపరురాగానే చూసేది స్పోర్ట్సు కాలమ్ ఊళ్ళో ఆటల పోటీలు జరుగుతూంటే సినిమాల గురించి కూడా పట్టించుకోను రేడియోలో కామెంటరీ వస్తూంటే పాటలు వినే ప్రసక్తేలేదు వీటన్నిటికీ మించి మా అబ్బాయిని గొప్ప ఆటగాణ్ణి చేయాలన్నది నా కోరిక సుఖంగా జీవితం గడిచిపోతున్నప్పుడు నాలాంటి తలిదండ్రులైనా పిల్లల్ని ఆటలకు ప్రోత్సహించకపోతే దేశంలో క్రీడలెలా అభివృద్ధి చెందుతాయి ?

పెద్ద పెద్ద ఆటగాళ్ళు తమ పిల్లలకు అయిదవ ఏట నుంచే శిక్షణ ఇస్తారని విన్నాను మా వాడికీ అలాగే చేయాలనుకున్నాను అయితే వాడికి గోళీలు, బొంగరాలు తప్ప మరో ఆటమీద ఆసక్తి ఉండడం లేదు నాకెంతో అభిమానమైన ఆటలు క్రికెట్, టెన్నిస్, హాకీ ఈ మూడింట్లో ఏదో ఒకదాంట్లో వాణ్ణి గొప్పవాణ్ణి చేయాలని నా ఆశ

''మరి ఫుట్‌బాల్ ?'' అనడిగింది నా శ్రీమతి

''ఫుట్‌బాలయితే మన దేశంలో నేర్చుకుంటే లాభంలేదు అంతర్జాతీయంగా పేరు సంపాదించాలంటే మన దేశంలో ఈ మూడు ఆటలే శరణ్యం—'' అన్నాను

ఈ మూడింట్లో ఏ ఆట నేర్పిద్దామా అనుకుంటూండగా ఒకరోజు మావాడే వచ్చి— ''నాన్నా— నాకో హాకీస్టిక్ కొనరూ ?'' అనడిగాడు.

గోళీలు, బొంగరాల దశ నుంచి హాకీస్టిక్ అడిగే స్థాయికి వీడప్పుడే ఎలా ఎదిగిపోయాడా అని నేనాశ్చర్యపోయాను

అసలు విషయమేమిటంటే మా వాడు చదివేది ఇంగ్లీషు మీడియం స్కూలు. అందులో ఓ పీరియడ్ గేమ్సు నేర్పుతారట అందర్నీ హాకీస్టిక్స్ కొని తెచ్చుకోమన్నారట వెంటనే పద్దెనిమిది రూపాయలు పెట్టి పరమానందంతో ఓ హాకీస్టిక్ కొన్నాను. తానడిగింది అంత తేలికగా కొన్నందుకు వాడు పొందిన ఆనందమంతా అంతాకాదు

ప్రతి శుక్రవారం వాడికి గేమ్సు పీరియడ్ ఉంటుంది హాకీస్టిక్ కొన్నాక మొదటి శుక్రవారం నాడు అనుకోకుండా బంధువులు రావడంతో మా వాడు స్కూలుకు వెళ్ళలేదు. ఆ తర్వాతి శుక్రవారం వాడికి విరేచనాలు మూడో శుక్రవారం నాడు హాకీ స్టిక్ మరచి స్కూలుకు వెళ్ళాడు నాలుగో శుక్రవారం స్టిక్ తీసుకు వెళ్ళాడు కానీ గేమ్సు టీచరు సెలవుట

హాకీస్టిక్ కొని నెల రోజులు గడిచింది దాన్ని వాడుపయోగించడం లేదని నాకు చాలా కోపంగా ఉంది వాణ్ణి తిట్టిపోశాను ఏమనుకున్నాడో అది పట్టుకుని బయటకు పోయాడు వాడు ఎవరితో ఎలా హాకీ ఆడుతున్నాడో చూడాలని కాసేపుండి నేనూ బయల్దేరాను వాడు హాకీస్టిక్‌ని పక్కన పెట్టి స్నేహితుడితో గోళీలాడుతున్నాడు అక్కడి కక్కడే వాణ్ణి మళ్ళీ తిట్టాను

అయిదో శుక్రవారం వాడు హాకీస్టిక్ స్కూలుకు తీసుకు వెళ్ళాడు గేమ్సు టీచరూ వచ్చాడు. అయితే మావాడు హాకీ ఆడలేదుట వాడి క్లాసులో రాము అని మరో కుర్రవాడున్నాడు వాడికి ఆట బాగా వచ్చునట వాడు స్టిక్ మర్చిపోయి వచ్చాడుట. తనకు మా వాడి స్టిక్ ఇస్తే— రోజూ మా వాడికి ఇంటర్వెల్‌లో హాకీ నేర్పుతానన్నాడుట అందుకని మావాడు తన స్టిక్ వాడికిచ్చాడు

హాకీస్టిక్ వాడని పక్షంలో అది అవతల పారేస్తానని చెప్పాను.

ఇది వినగానే మావాడు పొరుగింటికి వెళ్ళిపోయాడు స్టిక్‌తీసుకుని కాసేపాగి వాళ్ళేం చేస్తున్నారో చూడ్డానికి వెళ్ళాను అక్కడ జరుగుతున్నది చూస్తూంటే నాకు మతిపోయినట్లయింది పొరుగింటి కుర్రాడూ మావాడు షటిల్‌కాక్ ఆడుతున్నారు ఆ అబ్బాయికి బాడ్మింటన్ బ్యాట్ ఉంది మావాడు హాకీస్టిక్‌తో ఆడుతున్నాడు

''నాన్నా ! దీంతో కాక్‌ని కొట్టడం కష్టం అయినా నేనే లీడింగులో ఉన్నాను—'' అన్నాడు మావాడు అది నిజమే ! మావాడు షటిల్‌కాక్‌ని హాకీస్టిక్‌తో గురితప్పకుండా గాలిలోకి కొడుతున్నాడు

వాడింటికి తిరిగొచ్చాక — ''హాకీస్టిక్‌తో బాడ్మింటన్ ఆడతావా—'' అని వాడితో దెబ్బలాడాను.

''ఏం చేసేది నాన్నా— వాడిదగ్గర హాకీస్టిక్ లేదు—'' అన్నాడు వాడు

''పోనీ — వాడే వాడి బ్యాట్ తో హాకీ ఆడొచ్చుగా !'' అన్నాను

''మరి నాదగ్గర బాల్‌లేదు వాడిదగ్గర కాక్ ఉంది —' అన్నాడు వాడు

ఆ తర్వాత వాడు హాకీస్టిక్‌ని రకరకాల పనులకుపయోగించాడు.

మావాడికి హేంగర్‌స్టాండు అందదు త... బట్టల్ని తనే స్వయంగా హేంగర్‌కి తగిలించగల్గుతున్నాడు హాకీస్టిక్ సాయంతో ఆ విషయం గర్వంగా చెప్పుకున్నాడు వోసారి హాకీస్టిక్ చివర పెద్ద బ్రష్‌కట్టి —వో స్టూలు వేసుకుని— ఇంటి బూజులన్నీ దులిపాడు మరోసారి ఎరుపు దుమ్ము దులపడానికుపయోగించాడు

ఆటల్లో కూడా వాడికి హాకీస్టిక్ బాగానే ఉపయోగపడుతోంది ఇద్దరు పిల్లలు హాకీస్టిక్స్‌ను లైనుగాపెట్టి చెడుగుడు ఆడారు చూపుడు వేలిమీద స్టిక్‌ను బాలన్సు చేయడంకూడా మావాడికి బాగా వచ్చేసింది మరోసారి అటూ ఇటూ చెరో హాకీ స్టిక్కుపాతి దానికేదో గుడ్డకట్టి — చేతుల్నే రాకెట్సులా ఉపయోగిస్తూ టెన్నిస్ కూడా ఆడారు

ఇవి కాకుండా మావాడు కొత్త కొత్త ఆటల్ని పెట్టాడు హాకీ, స్టిక్కూ, గోలీలూ కలిపి గోల్ఫ్ ఆడుతున్నాడు. అసలు గోల్ఫ్ గురించి ఎలా తెలిసిందిరా అంటే— ''హాకీ స్టిక్ నుపయోగించడం కోసం ఇవన్నీ కనిపెడుతున్నాను—'' అన్నాడు వాడు

మావాడు హాకీ ఆడుతూండగా చూ... కోరిక నాలో బలపడుతోంది కానీ అది తీరే... కనబడ్డంలేదు శ్రీమతి ఏదైనా దారి చూపిస్తుందనుకుంటే— ''వాడింకా చిన్నపిల్లాడు వాడికెలా తోస్తే అలా చెయ్యనివ్వండి—'' అని తేల్చిపారేసింది


అరటిచెట్టు, కొబ్బరిచెట్టు, ఏనుగు— వగైరాలకు గల ప్రయోజనాల గురించి కాంపోజిషన్ రాయమన్నట్లు ఇప్పుడు హాకీ స్టిక్ గురించి కూడా రాయమనవచ్చునని నాకు తోచింది ఇదే టీచరుగా పనిచేస్తున్న నా స్నేహితునితో అంటే అతను జోక్ అనుకుని నవ్వాడు.

హాకీ స్టిక్ కారణంగా శ్రీమతికీ ఇబ్బందులు రాకపోలేదు

మంచం కింద మావాడి బొమ్మలు, ఆట వస్తువులు ఉండే ట్రంకుపెట్టె ఉంది ఇదివరలో అయితే వాడు తల్లి సాయం లేనిదే ఆ ట్రంకు పెట్టెని లాగలేక పోయేవాడు ఇప్పుడు హాకీ స్టిక్‌ని ట్రంకుపెట్టె కొక్కానికి తగిలించి పెట్టెని బయటకు లాగడంతో వచ్చేస్తోంది వాడిక్కావలసిన బొమ్మలు, ఆట వస్తువులు తీసేసుకుంటున్నాడు

ఒకరోజు వాడు దుకాణం ఆట ఆడుతూ హాకీ స్టిక్‌ను గోడకు కొట్టిన రెండు మేకులమీద ఉంచి తను నిమ్మకాయ డిప్పలతో చేసిన తక్కెడని తగిలించాడు.

ఆ రోజు శ్రీమతికి ఎందుకో కోపం వచ్చి హాకీ స్టిక్‌తోనే వాడిని రెండు వేసింది అందుకని వాడికి హాకీ స్టిక్ అంటే భయం వేసిందో ఏమో—



ఆ సాయంత్రం వాళ్ళమ్మ ఊలు చిక్కుపడితే తనే చిక్కుతీసి హాకీ స్టిక్‌కి కట్టి— "ఈ ఊలును డిస్టర్బ్ చెయొద్దు కొంతకాలం నాకు హాకీ స్టిక్ లేకపోయినా ఫరవాలేదులే !" అన్నాడు

అది వాడి సంకల్పబలమో ఏమోకానీ శ్రీమతికి మళ్ళీ ఊలువాడే మూడ్ రాలేదు పద్దెనిమిది రూపాయలు పెట్టి నేను కొన్న హాకీ స్టిక్ ఆ విధంగా ఊలు కట్టడానికి వాడబడే గూట్లోకి వెళ్ళిపోయింది

మావాణ్ణి ఆటగాణ్ణి చేయాల్న ఆశ వదులుకొన్నాను


అయితే మావాడూరుకోలేదు ఊళ్ళో ఎక్కడ చూసినా క్రికెట్ ఆడుతున్నారుట వాడికి క్రికెట్ బ్యాటు కావాలిట

"హాకీస్టిక్ ఉందికదా— అది పట్టుకుని వెళ్ళి క్రికెట్ ఆడుకో !" అన్నాను

"దానికి ఊలుంది మరి !" అన్నాడు వాడు

క్రికెట్ బ్యాటు కొనాలా, ఆ ఊలు తీసి

వసుంధర




అవతల పారేయాలా అని ఆలోచిస్తున్నాను నేను శ్రీమతి ఖచ్చితంగా చెప్పేసింది — ఆ ఊలు నేమీ చేయడానికి వీల్లేదని !

ఆ హాకీస్టిక్‌లో విశేషమేమిటో గానీ దానికి చుట్టబడ్డ ఊలుకూడా దానికి లాగే ప్రయోజనం లేకుండా ఉండిపోయింది

నేను మా వాడికి వెంటనే క్రికెట్ బ్యాట్ కొనలేదు. కొన్నాళ్ళు క్రికెట్ ఆడి చూపించమన్నాను అందుకు వాడు సంతోషంగా అంగీకరించాడు

వారంరోజులు వాడిని శ్రద్ధగా గమనించాను

మా వాడిలో మంచి క్రికెట్ టాలెంట్ ఉంది బ్యాటింగు చాలా బాగా చేస్తున్నాడు అక్కడున్న అందరికంటె వాడే బాగా ఆడుతున్నాడు

"అంకుల్ — మీ వాడికి బ్యాటు కొనండి మంచి బ్యాట్స్‌మన్ అవుతాడు—" అంటూ వాడి ఫ్రెండ్సు కొందరు నాకు సిఫార్సు చేశారు

స్వంత బ్యాటుతో అయితే ఆట బాగా వస్తుందిట .

నేను సంతృప్తిపడి వో శుభ ముహూర్తాన క్రికెట్ బ్యాట్ కొన్నాను

"వారంరోజులు బాగా ప్రాక్టీసు చెయ్యి వో రోజు అమ్మా నేనూ వచ్చి నీ బ్యాటింగు చూస్తాం !" అన్నాను మావాడు చాలా బుద్ధిగా తలూపాడు

అన్నప్రకారం వారంరోజుల తర్వాత నేనూ శ్రీమతీ కలిసి మావాడి ఆటచూడ్డానికి వాళ్ళాడుకునే స్థలానికి వెళ్ళాం అక్కడి దృశ్యం చూసి నేను నిర్ఘాంతపోయాను

శ్రీమతి మాత్రం నవ్వుతూ — "ఇన్నాళ్ళకు మీ కోరిక తీరిందండీ — క్రికెట్ బ్యాట్‌తోనయితేనేం — అబ్బాయి హాకీ ఆడుతున్నాడు" అంది. ★